# 11. పర్యావరణ విద్య

**1/2 మార్కు ప్రశ్నలు**

1. వాతావరణములోనికి అధికమైన గ్రీన్ హౌస్ వాయువులు చేరితే ( )
   A) గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ B) ఓజోన్ క్షీణత C) భూతాపము పెరగడం D) ప్రళయాలు సంభవించడం
2. క్రింది వానిలో గ్రీన్ హౌస్ వాయువులు ( )
   i) CO2, ii) NO2, iii) CO, iv) మీథేన్
   A) i & ii B) ii & iii C) iii & iv D) I, ii, iii & iv
3. గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ గురించి మొదటిగా చెప్పిన శాస్త్రవేత్త ( )
   A) జీన్ బాప్టిస్ట్ ఫోరియర్ B) వాన్ లెమెక్ C) డార్విన్ D) ఎఫ్. డబ్ల్యు. వెంట్
4. గాలిలోని ఘనరూప మరియు ద్రవరూప రేణువులను ---- అంటారు ( )
   i) ఏరోజాల్స్ ii) క్లోరోఫ్లోరో కార్బన్‌లు iii) హైడ్రోకార్బన్‌లు iv| హేలోజన్స్
   A) i B) ii & iii C) iii & iv D) ii, iii & iv
5. గాలిలో ఏరోసాల్స్ గాఢత ఎక్కువైతే అది ---- ను భూమి నుండి బయటికి పోకుండా చేస్తుంది ( )
   A) వాన B) పీడనము C) ఉష్ణం D) చల్లదనం
6. డెంగ్యూ----- వలన వ్యాప్తి చెందుతుంది. ( )
   i) ఈగ ii) పిల్లి iii) బొద్దింక iv) దోమ
   A) i B) ii & iii C) iii & iv D) iv
7. గంటలకొలది కంప్యూటర్ మరియు సెల్‌ఫోన్ ఉపయోగించువారు ---- కు గురవుతారు ( )
   A) కాంతి B) వేడి C) A & B D) రేడియేషన్
8. అన్నింటికన్నా ------ మంచి పర్యావరణ అనుకూవ శక్తి వనరు ( )
   A) సౌర శక్తి B) బొగ్గు C) చమురు D) పవనశక్తి
9. WLTA ను విస్తరించండి (Water Land Tree Act)
10. పర్యావరణ సమస్యలకున్న ఒక సులువైన మార్గము ( )
    A) ఉద్గారాలను తగ్గించడము B) కాలుష్యాన్ని అరికట్టడం C) చెట్లు నాటడము D) ప్లాస్టిక్ చేతిసంచులు మానేయడం
11. జీవనవిధానము ద్వారా విడదీయలేని లేదా నాశనము చేయలేని పదార్థాలను --- అంటారు. ( )
    A) డిగ్రేడబుల్ B) బయొ - డిగ్రేడబుల్ C) నాన్‌డిగ్రేడబుల్ D) నాన్‌బయొ - డిగ్రేడబుల్
12. తుఫానుల బారి నుండి మనలను కాపాడే సహజ అడ్డుగోడలు ( )
    A) అడవులు B) ఆకురాల్చు అడవులు C) శృంగార ఆడవులు D) మడ అడవులు
13. ఆహారపు గొలుసులో కాలుష్యకారకాలు చేరడాన్ని ---- అంటారు.
    A) జైవిక వృద్ధి B) జైవిక నాశనం C) జైవిక స్థాపన D) జీవవైవిధ్యము
14. నీటిలో అధికమైన ఫ్లోరీన్ ఉంటే అది ----------------------- వ్యాధికి దారి తీస్తుంది.
15. చికెన్ గున్యా వ్యాధికి -------- రోగజీవి కారణము ( )
    A) బ్యాక్టీరియా B) వైరస్ C) శిలీంధ్రాలు D) ఏకకణజీవులు
16. సౌరశక్తి వినియోగములో ------ రాష్ట్రం దేశంలోనే ప్రధమస్థానములో ఉన్నది ( )
    i) ఆంధ్ర ప్రదేశ్ ii) గుజరాత్ iii) తెలంగాణ iv) తమిళనాడు
    A) I & iii B) ii & iv C) ii D) All
17. వన్యప్రాణి సంరక్షణా చట్టము ------- సంవత్సరములో అమలులోనికి వచ్చింది. ( )
    A) 1960 B) 1970 C) 1972 D) 1963
18. పవిత్ర ప్రదేశాలను రక్షించుకోవడం మన ------- (బాధ్యత)

19. ప్రతి సంవత్సరము మనదేశంలో ------- మంది గాలి మరియు నీటి కాలుష్యాల వల్ల మరణిస్తున్నారు. ( )

A) 1 మిలియన్‌లు B) 2 మిలియన్‌లు C ) 3 మిలియన్‌లు D) 4 మిలియన్‌లు

20. పునరుద్ధరింపబడని వనరులైన చమురు---- సం.లు, సహజవాయువు---- సం.లు మరియు బొగ్గునిల్వలు ---- సంవత్సరములకు సరిపడ మాత్రమే ఉన్నాయి( )

A) 45, 252, 72 B) 252, 45, 72 C ) 72, 252, 45 D) 45, 72, 252

**1 మార్కు ప్రశ్నలు**

1. పర్యావరణములో ఏయే అంశాలు ఉన్నాయి?
జ. సహజవనరుల పరిరక్షణ, సుస్థిరమైన భూవినియోగము అనే అంశాలు పర్యావరణం క్రిందికి వస్తాయి.
2. గాలికాలుష్యాన్ని నిర్వచించండి.
జ. ఘనరూప, వాయురూప మరియు ద్రవరూప రేణువులు ఉండకూడని పాళ్లలో గాలిలో ఉన్నట్లయితే దానిని వాయు కాలుష్యము అంటారు.
3. పోలియో వ్యాప్తిని ఎలా అరికడతారు?
జ. నోటి చుక్కల పద్ధతి ద్వారా పోలియో వ్యాక్సిన్‌ను ఉపయోగించడం వలన పోలియో వ్యాప్తిని అరికట్టవచ్చు.
4. సహజ వనరులలోని రకాలేవి?
జ. పునరుద్ధరింపదగిన వనరులు ఉదా. గాలి, నీరు, సౌరశక్తి మొదలైనవి. 2. పునరుద్ధరించలేని వనరులు ఉదా. బొగ్గు, పెట్రోలు, సహజవాయువు మొదలైనవి.
5. సహజ వనరులకు ఉదాహరణ ఇవ్వండి.
జ. ఇసుక, బొగ్గు, గాలి, పెట్రోల్, సహజవాయువు, ఇనుప ఖనిజము మొదలైనవి.
6. ప్రజలు పట్టణాలకు వలసపోవడానికి కారణాలేవి?
జ. గ్రామాలలో సౌకర్యాలు లేకపోవడం వలన విద్య, వైద్యం మరియు జీవనోపాధి వంటి వాటికోసం పట్టణాలకు వలస పోతున్నారు.
7. బయొ మాగ్నిఫికేషన్ ( జైవిక వృద్ధికరణం) అంటే ఏమిటో నిర్వచించండి.
జ. ఒక పోషక స్థాయి నుండి మరొక పోషక స్థాయికి కాలుష్యకారకాలు ప్రోగుపడటాన్ని బయొమాగ్నిఫికేషన్ అంటారు.
8. ప్రకృతి వైపరీత్యాలని వేటిని అంటారు
జ. సహజంగా సంభవించే భూకంపాలు, వరదలు, సునామీలు, తుఫానులు, అగ్నిపర్వతాలు బ్రద్దలవడం మొదలైన వాటిని ప్రకృతి వైపరీత్యాలని అంటారు.
9. సౌరశక్తి ఉపయోగముపై ఏవైనా రెండునినాదాలు వ్రాయండి.
జ. 1.విద్యుత్‌ను ఆదాచెయ్యి --- సౌరశక్తిని ఉపయోగించు 2. సౌరశక్తి - ప్రపంచానికి శక్తి 3. సౌరశక్తి వినియోగించు --- ప్రకృతిని ఆరాధించు
10. మీ పరిసర ప్రాంతాలలోని ఏవైనా రెండు కుటీర పరిశ్రమలను పేర్కొనుము.
జ. టైలరింగ్, లేసు అల్లడం, కుండలు చేయడం మొదలైనవి
11. మీ పాఠశాలలో పాటించు నీటిని పొదుపుచేయు పద్ధతిని వివరించండి.
జ. 1. భోజన అనంతరము చెట్ల వద్ద చేతులు కడగటం 2. వర్షపునీరు ఇంకుడు గుంటలలోనికి మళ్ళించడం.
12. మీ చుట్టుప్రక్కల మరియు పొలములలోను కీటకాలు ఎక్కువగా ఉండాలంటే నీవు చేయు పని ఏమిటి?
జ. పురుగు మందులు చల్లడాన్ని నియంత్రించి, హానికరకీటకాలను చంపడానికి బయొ పెస్టిసైడ్‌లను వినియోగించడం.

**2 మార్కుల ప్రశ్నలు**

1. భౌగోళిక వెచ్చదనం పెరగడానికి గల కారణాలు ఏమిటి? దానిని ఎలా తగ్గిస్తావు?
2. చెత్తసేకరించేవారు సమాజానికి చేస్తున్న సేవను నీవు ఎలా ప్రసంశిస్తావు? వారి పట్ల నీభావాలను వ్యక్తంచేయడానికి ఏయే పనులు చేస్తావు?
3. రేణురూప కలుషితాల వల్ల జరిగే నష్టాలేమిటి?
4. భౌగోళిక వెచ్చదనం వలన కలిగే దుష్ఫలితాలేవి?
5. ఇండ్లలో వంటగ్యాస్ పొదుపుచేయు మార్గాలేవి?
6. రవాణా విషయములో ఇంధన పొదుపు ఎలా చేయవచ్చు?
7. భూగర్భజలాలు తగ్గడానికి గల కారణాలేవి?
8. వర్షపునీటిని మనము ఎందుకు పరిరక్షించుకోవాలి?
9. మూడు ఆర్ లను వివరించి అవి మనకు పర్యావరణాన్ని సంరక్షించడంలో ఎలా ఉపయోగపడుతున్నాయో వివరించండి.
10. పవిత్ర స్థలాలను సందర్శించినపుడు మన ప్రవర్తన ఎలా ఉండాలి?
11. ఇంట్లో తయారయ్యే కలుషితాల వలన ఎటువంటి హాని కలుగుతుంది?
12. తక్కువ ధరకు అమ్మే ఇతర దేశాల నుండి దిగుమతి అయిన వస్తువుల వలన ఎటువంటి హాని కలుగుతుంది?
13. గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ అంటే ఏమిటి? దాని ఫలితాలేమిటి?
14. ఓజోను పొర కరిగిపోవడం వలన కలుగు అనర్థాలేమిటి?
15. ఆమ్లవర్షము అనగానేమి? పర్యావరణముపై దాని ప్రభావమేమి?